# దైవజనుల జీవన లక్షణాలు

(Seeratul Abdal)

:రచన:

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

# దైవజనుల
# జీవన లక్షణాలు

☆

రచన

**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని**

**మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం**

✡

**అనువాదం**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☆

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

سيرة الابدال

| | | |
|---|---|---|
| పుస్తకం పేరు | : | **దైవజనుల జీవన లక్షణాలు** |
| రచన | : | హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం |
| అనువాదం | : | హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ |
| ముద్రణ | : | 2025 |
| ప్రతులు | : | 300 |
| ముద్రణాలయం | : | ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్ |
| ప్రచురణ | : | నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా. |

| | |
|---|---|
| Name of Book | : Daivajanula Jeevana Lakshnaalu (Seearatul Abdaal) |
| Author | : Hazrat Mirza Ghulam Ahmad of Qadian Alaihissalam |
| First Edition | : 2025 |
| Copies | : 300 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |

**ఇతర వివరాలకు సంప్రదించగలరు**

www.alislam.org

www.ahmadiyyamuslimjamaat.in

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ


# తొలి పలుకులు

పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇస్లాం వ్యవస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం ఇస్లాం పునర్వైభవం కొరకు ఈ కాలంలో దైవాదేశానుసారం అవతరించిన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి అరబి రచనలలో ఇదొక అద్భుతమైన పుస్తకం. గొప్ప అరబి సాహిత్యంలో దయామయుని దాసులు అనగా దైవజనుల జీవన లక్షణాలను ఇందులో వివరించారు.

మనం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి జీవిత వివరాలను పఠించినచో వారిలో ఈ లక్షణాలన్నిటిని మనం దర్శించ వచ్చును. ఆయా లక్షణాలను అహ్మదీయులమైన మనం అలవర్చు కొనుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదంతో ఈ అద్భుత రచనను తెలుగులో అనువదించి ముద్రిస్తున్నాం. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు ఇంచార్జి తెలుగు డెస్క్ ఖాదియాన్ దీనిని తెలుగులో అనువదించగా తెలుగు రివ్యూ కమిటి అధ్యక్షులు గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ గారు, గౌ॥ ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి గారు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! తెలుగు సత్యాన్వేషులందరికి ఈ పుస్తకము ఆధ్యాత్మికంగా ప్రయోజనం కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*



**హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ**
**మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్**
**అలైహిస్సలాం**

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్
## ఖాదియానీ అలైహిస్సలాం
## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశం, పంజాబ్ రాష్ట్రం, జిల్లా గుర్దాస్‌పూర్‌లోని ఖాదియాన్ అనే ఒక చిన్న పట్టణంలో జన్మించారు. బాల్యం నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు ఇతర గ్రంథాల పఠనంలో నిమగ్నమై ఉండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగు తున్నందున ఇస్లాం దయనీయ స్థితిని చూసి తీవ్రమైన కలతకు గురయ్యే వారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచంలో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకాలను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరాలు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు–సృష్టికర్తకు మధ్య సంబంధ మేర్పరచు అర్హత గల ధర్మం ఇస్లాం మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చు నని వారు అలైహిస్సలాం తెలిపారు.

చిన్నతనం నుండే వారు (అ) సత్య, దివ్య స్వప్నాలతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశంతో వారు (అ) ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించవలసిన మసీహ్, మహ్దీ

తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్యా సంస్థ ప్రపంచ పటంలోని 216 కంటే అధిక దేశాలలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు (అ) పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్‌ఆన్, ఇస్లాం వ్యవస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు అహ్మదియ్యా సంస్థలో ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్యా జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నారు.

# (పుస్తక పరిచయం)

## దైవజనుల జీవిత లక్షణాలు

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

ఈ పుస్తకం డిసంబర్ 1903లో అరబి భాషలో రచించబడెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకం అయిన “అలామాతుల్ ముకర్రిబీన్” కు కొనసాగింపు. ఈ పుస్తకంలో హుజూర్ (అ) అవతార పురుషులు, దైవ సంస్కర్తల అనేక జీవన లక్షణాలు, గొప్ప సత్ప్రవర్తనలు, శుభాలను వివరంగా ప్రస్తావించారు. ఇవి అవతారపురుషుల శాశ్వత ప్రామాణికం. ఇవన్నీ హుజూర్ అలైహిస్సలాం పవిత్ర వ్యక్తిత్వంలో సంపూర్ణ రీతిలో గలవు.

“సీరతుల్ అబ్దాల్” అనే పుస్తకం ఒక సాటిలేని అరబి రచన. ఇది అద్భుత సాహిత్యంతో పాటు మంచి పదాలు, గొప్ప వాక్యాలతో కూడిన నిరుపమాణ పుస్తకం.

هذه رسالة مباركة الّفتها بتوفيق الله ذي الجلال وكتبت فيها علامات عباد الرحمن

وما يعرفون به من العلم والكمال الذين جهل مقامهم وشأنهم كل من هو في سجن الضلال وسمّيتها

# سيف الابدال

طبعت في مطبع ضياء الاسلام قاديان باهتمام الحكيم فضل الدين بهيروي مالك المطبع في

شهر رمضان المبارك ۱۳۲۱ھ وشهر دسمبر ۱۹۰۳ء من وفات عيسى عليه السلام

تعداد جلد ۷۰۰

قیمت ۱ر

**(ఉర్దు ప్రథమ టైటిల్ అనువాదం)**

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహాలతో ఈ శుభదాయకమైన పుస్తకాన్ని (ఖాదియాన్ వాస్తవ్యుడనైన మిర్జా గులాం అహ్మద్ అన) నేను రచించాను. ఇందులో నేను దయామయుని దాసుల లక్షణాలను వ్రాశాను. ఇలాగే వారి జీవిత లక్షణాలైన గొప్ప దైవజ్ఞానం, ప్రతిభ, వారి స్థాయిని వివరించారు. "సీరతుల్ అబ్దాల్" అనగా "దైవజనుల జీవన లక్షణాలు" అని దీనికి నేను పేరు పెట్టాను.

# దైవజనుల జీవన లక్షణాలు

**జియాఉల్ ఇస్లాం ఖాదియాన్ ముద్రణాలయంలో**
**హకీమ్ ఫజ్లుద్దీన్ భేర్వీ గారి పర్యవేక్షణలో**
**హిజ్రి సం॥ 1321 పవిత్ర రమజాన్ నెలలో**
**సరియగు డిసంబర్ మాసం 1903 క్రీ॥శ॥లో**
**ముద్రించబడెను.**

ధర ఒక ప్రతికి ఒక అనా — ప్రతులు:400

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

نَحۡمَدُهٗ وَنُصَلِّىۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ

(అనువాదం: అపారదయామయుడు, పరమకారుణ్యమూర్తి అల్లాహ్ పేర. మేము అతణ్ణి అనగా అల్లాహ్‌ను ప్రశంసిస్తున్నాము. అతని పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు శాంతి కలుగు గాక!)

ఓ ప్రజలారా! సకల లోకాల సంరక్షకుని తరపున నాకు సువార్త వాణి చేయబడిన దానిని మీకు ఉపదేశిస్తున్నాను. దయామయుడైన దేవునిచే నేను అవతరింపబడ్డాను. అందుకే మీరు తమ భార్యా పిల్లలతో సహా నా వద్దకు రండి. వెండి, ధనం కాకుండా నాకు ఆకాశ వివేకములు ప్రసాదించ బడ్డాయి. నా కొరకు దేవదూతలు ఆకాశం నుండి భూమిపైకి అవత రించారు. పవిత్ర ప్రాంతం, దాని శాంతియుత పట్టణం వలె ఖాదియాన్ మార్చబడినది. దుష్టుల దుష్టత్వం నుండి నా పోషకుడైన అల్లాహ్ నన్ను రక్షించెను. నన్ను ఉన్నత స్థాయికి చేర్చెను. అతనితో నాకు సంపూర్ణ అనుబంధం ఏర్పడినది. ఆ ఆత్మీయ ప్రియుని కొరకు నా శరీరం ముక్కలు ముక్కలుగా మారినది. కావున అప్పటి నుండి నేను ఏదేని ఖడ్గం లేపిన వానితో లేదా శక్తిమంతుడైన శత్రువుతో భయపడను. ఎందుకనగా నా దేవుడు నా కొరకు రక్షణ చేయువారిగా నిలబడెను. నేను సంపూర్ణ వివేకం తో అతని సువార్తవాణిని అనుసరిస్తున్నాను. నా విషయం పట్ల నాకెలాంటి సందేహం లేదు. నేను అబద్ధీకుణ్ణి కూడ కాదు. సత్యాన్ని వ్యతిరేకించు వాని మాట నేను వినను. నేనొక లోభికుని వలె ఎవరి ముఖాన్ని చూడను. శత్రువులలో ఎవరైనా నా ప్రాణం తీస్తానని నన్ను బెదిరించినా నేనెవ్వరిని పట్టించుకోను. భయానికి గురైనవారి వలె నేనతని ముందుకు వెళ్లను. ప్రపంచం నా దృష్టిలో అందవిహీనమై, భర్తకు అవిధేయురాలిగా కూడ నున్న, వృద్ధురాలి వలె మాత్రమే నున్నది. ఆమె భర్త ఆమెతో విసుగు

చెందెను, ఆమెను, గర్వంతో నడిచే ఆమె నడకను, ఆమె అలంకరణను అసహ్యించుకొనును, ఆమెను అన్ని విధాలా హీనంగా భావించును, ఆమెను దుర్భర సహచరిగా భావించును.

నూర్, ఫాతిహా, మాయిదహ్ అధ్యాయాలను తెరిచి, వాటిని శ్రద్ధగా చదివి, సత్యాన్వేషకుని వలె వాటిని గమనించిన వ్యక్తి, తక్కువ నీళ్లు ఉన్న ప్రదేశం నుండి దాని క్రిందే ఉన్న అధిక నీళ్ల వైపు వెళ్లిన, తన బుద్ధితో పని చేసిన, తన ఉనికిని ముక్కలు ముక్కలుగా చేసిన, అల్ప నీటి నుండి దూరముండి, తక్కువ నీళ్లు గల చెరువుతో సరిపెట్టుకొనని, భూ కఠినత్వం నుండి భయపడని, పారుతున్న తియ్యటి నీటి అన్వేషణలో అలసి పోని వ్యక్తి నా ప్రకటన సత్యాన్ని దర్శించును, నా అభిప్రాయాన్ని ధృవీకరించును, నమ్మినవారిలో చేరును. నిశ్చయంగా నేను వాగ్దత్త మసీహ్‌ని. హతమార్చు వాడిని నేను, దాతృత్వం చూపు వానిని నేనే. నేను సత్యవంతున్ని, నిష్టాపరుని అన్వేషణ, వెతుకులాటలో ఉన్నాను. కావున నిష్టాపరులకు శుభాకాంక్షలు! నిశ్చయంగా నిష్టాపరత సులభం కాదు. దైవ ప్రమాణంగా నిష్టాపరత కూడ మృత్యువును పోల్చి ఉంటుంది. ఎందుకనగా నిష్టాపరతను పాటించిన వ్యక్తి మృత్యువునకు ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి వెంట ఉన్నట్లే. ఓ యువకులారా! నిష్టాపరత అనే పర్వతాన్ని అధిరోహించుట కష్టమే. ఇది ఎటువంటి మృత్యువు అనగా రక రకాల అగ్నితో దహిస్తుంది, కానీ స్వర్గాల వరకు చేర్చునట్టి అదొక అద్భుత అశ్వం. దానికి మరియు మానవ మరణానికి మధ్య ఎంత దూరమున్నదో నీకేమి తెలుసు. దీని చివరి సరిహద్దుకు చేరినప్పుడు, దీనిని పూర్తి చేసుకున్నప్పుడు ఇదే విజ్ఞానుల దృష్టిలో మరణం అనబడుతుంది. నిష్టాపరుడు నిశ్చయంగా షైతాన్ అల్లరి తో భయపడడు. మంచి స్వచ్ఛమైన చల్లటి నీటిలో కలిపిన మద్యం వలె అల్లాహ్ తఆలా మార్గంలో తన రక్తాన్ని ప్రవహింప జేయుటలో అతనికి ఆనందం కలుగుతుంది. నిష్టాపరులు కొన్ని లక్షణాలు కలిగి ఉంటారు,

వాటితో వారు గుర్తించ బడతారు. ఓ యువకులారా! నిష్టాపరుడే దైవ మిత్రుడు. షైతాన్ పీడనాల సందర్భంన ప్రజల సంస్కరణ కొరకు వీరిలోని ఒక సమూహం దయామయుడైన దేవుని ద్వారా పంపబడుతుంది.

యావత్ కాలాన్ని ఆవహించిన అంధకార సమయంలో వీరు పంపబడుట వీరి లక్షణాలలోని ఒకటి. మంచి ప్రజలు, సద్గుణాలు తగ్గి పోయినప్పుడు వీరు అవతరిస్తారు. ఇంకా (ఈ కాలంలో) పందుల, జంతువుల లక్షణం గల ప్రజలు అధికమైతారు. సంభోగ పిశాచులైన ప్రజలు అధికమై, తహజ్జుద్ నమాజ్ సలిపే వారి సంఖ్య తగ్గుతుంది. ప్రజలు విద్యాపరంగా, ఆచరణపరంగా బలహీనులై పోతారు. కాలం చెడిపోయి నప్పుడు ప్రతిభావంతులు కనుమరుగైతారు. అప్పుడు ఎండిన రోగులైన (ఆధ్యాత్మికత లేని) వారికి కాలం జన్మనిస్తుంది. ఆకాశ నేత్రం ఎండిపోయి కన్నీరు కార్చదు. భూమి బంజరుగా మారిపోయి మొలకెత్తదు. బలమైన ఒంటె తన వద్ద ఉన్నను దానిపై సవారీ చేయలేని వ్యక్తి వలె ప్రజలు మారతారు. తన వద్ద సుర్మ ఉన్నను అతడు దానిని వినియోగించ లేడు. వారు (సామాన్య ప్రజలు) సత్యం నుండి పూర్తిగా దూరమైపోతారు. లోకం పాపాలతో నిండి పోతుంది. కరువు ఏర్పడినప్పుడే పుణ్యాత్ములు కూడ అవతరిస్తారు, దుర్భర స్థితిని కనుమరుగు చేస్తారు, షైతాన్ కడుపులో బాణాలను గుచ్చుతారు, చినిగిన దానిని కుట్టి చక్కదిద్దుతారు, ఆ కాలాన్ని కాంతి మయంగా మారుస్తారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా ఎవరి వైభవంతో భయపడని హృదయాలు గల జాతి వారిది. మోకరిల్లి వారి శుభ చెలిమ నుండి ఒక్క బుక్క త్రాగని వ్యక్తిని వారు కీటకం కంటే హీనంగా భావిస్తారు. వారు తమ పోషకుడైన అల్లాహ్ దైవత్వంలో లీనమైతారు. తమ ప్రతి పద్ధతిలో అతనికే ప్రాధాన్యతనిస్తారు. భారం క్రింద నలిగి పోతున్న వ్యక్తికి వారు సహకరిస్తారు. క్రింద పడిపోతున్న వారిని తమ సహాయం, ఏర్పాట్లతో

ఆదుకుంటారు. ధనవంతులలోని ఎవరి సమక్షంలో వారు భయపడరు. కాలపు పీడనం, మానసిక కోరికలు సర్వసాధారణమైన కాలంలో తమను పంపిన అల్లాహ్ తఆలా మార్గంలో రోధిస్తారు. కేవలం ప్రజల సానుభూతి, వైభవోపేతుడైన దేవుని ఆదేశం వీరిని ఇందుకు సిద్ధం చేస్తుంది.

వారి లక్షణాలలో మరొకటి ఇట్లున్నది. అనుగ్రహ ప్రదాత అయిన అల్లాహ్‌తో అనుబంధం బలహీన పడినప్పుడు వారు దాసులపై ఉపకారం చేసి ఆ సంబంధాన్ని తాజాగా మార్చుకుంటారు. వారు పై, పైకి ఎగురు తుంటారు. కొంచెం ఎగిరి ఆగిపోరు. వారికి సేవించబడిన రసం వలన వారు వృథాగా మాట్లాడరు, వారికి తల నొప్పి కూడా రాదు. هَلْ مِنْ مَّزِيْدٍ ఇంకా ఏమైనా ఉందా అంటారు, అంతటితోనే సరిపెట్టుకోరు. వారు అపరిచిత భాషలో మాట్లాడుతున్నట్లు వారి రహస్యాలు చాలా సున్నితమై నందున ప్రజలు అర్థం చేసుకోలేరు. దేవునికి ఇష్టం లేని ప్రతి విషయం నుండి వారు తమ మనసులను నిలువరిస్తారు, సత్యాన్నే ఆశిస్తారు. అగ్నిలో పడవేయబడినను వారు అబద్ధం మాట్లాడరు. తాము ముక్కలు ముక్కలు చేయబడినను వారు సత్యాన్ని దాచరు. వారికి కలిగే కష్టాల వలన అసహనాన్ని ప్రదర్శించరు. వారు అల్లాహ్‌నే నమ్ముకుంటారు. ప్రపంచాన్ని పనికిరాని వస్తువుగా భావిస్తారు అందుకే దాని వైపు దృష్టి సారించరు.

వారి లక్షణాలలో మరొకటి ఇట్లు గలదు. బాహ్య మార్గాలు ఏర్పడక ముందే ఆమోదం గురించి వారికి ముందుగానే (పరోక్ష) వార్త అందించ బడుతుంది. నిరాశ, ప్రజల అనాదరణ, విలువలేని ఈ ప్రాపంచిక వనరులు అందుబాటులో లేని కాలంలో వారికి అల్లాహ్ తఆలా తరపున సహాయ శుభవార్త అందించబడుతుంది. చివరికి ఆయా భవిష్యవాణీల ప్రకటనపై బుద్ధిహీనులు నవ్వుకుంటారు. వారు పిచ్చివారిగా లేదా కోరికల ను పూర్తి చేసుకొను అబద్ధమాడువారిగా భావించబడతారు. వారు (ప్రాపంచికులు) వారిని నామరూపాల్లేకుండా చేయుటకు, దుమ్ము వలె

ఎగురవేయుటకు పూర్తి కృషి చేస్తారు. అప్పుడు అల్లాహ్ ఆదేశం ఆకాశం నుండి వస్తుంది. తద్వారా వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహ ఒడిలో రక్షణ పొందుతారు. శత్రువులు గర్వం, అహంకారంతో అల్లిన తాళ్లు తునాతునకలు చేయబడతాయి. సమస్య పరిష్కరించబడుతుంది. పీడనముల వరద ఎండిపోతుంది. చివరికి వారు విజయం, గౌరవం, గొప్పగా సఫలీకృతులైతారు.

వారి లక్షణాలలో మరొకటి ఇట్లు గలదు. వారు అల్లాహ్ మార్గంలో గట్టి బలమైన ఒంటె వలె పరుగెత్తుతారు. ప్రాపంచిక విషయాలలో వారికి ఆసక్తి ఉండదు. అయిష్టంగానే వాటిని ఉపయోగిస్తారు. వారి ద్వారా అల్లాహ్ తఆలా ప్రజల సద్గుణాలను, రహస్య వ్యాధి వలె దాగి ఉన్నటువంటి దుర్గుణాలను భహిర్గతం చేస్తాడు. భూమి విశిష్టతలను భహిర్గతం చేసే వర్షంను వారు పోలి ఉంటారు.

وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهُ بِإِذْنِ رَبِّهِ ۖ وَالَّذِي خَبُثَ لَا يَخْرُجُ إِلَّا نَكِدًا

(అల్ ఆరాఫ్: 7/59) అనగా "సారవంతమైన దేశము తమ ప్రభువు ఆజ్ఞతో మొలకెత్తును. నిస్సారమైన దేశము పనికి రాని పంటనిచ్చును."

వారి లక్షణాలలో మరొకటి ఇట్లు గలదు. నువ్వు వారిని మర్యాదస్తుడు, తెలివైన సైనికుడు, బృందానికి నాయకుడైన వ్యాపారి వలె, తమ సహచరులలో కేంద్ర బిందువుగా పొందుతావు. వారు తమ జీవితాన్ని రోధిస్తు గడుపుతారు. వారు తమ దేవుని కొరకు రాత్రంతా ప్రార్థనలో గడుపుతారు. మనసు కోరికల తోడేళ్ళ నుండి దూరముంటారు. మృత్యువు సంభవించనంత వరకు తమ దేవుని ఆరాధనలో నిమగ్నమై ఉంటారు. నీచులు వారిని దూషించినప్పుడు, కుక్కల వలె వారిపై ఎగబడినప్పుడు, మంచులో క్రింద కనిపించని భూమి వలె వారిని మార్చిన పరిస్థితిలో కూడ నువ్వు వారిని సహనశీలురుగా పొందుతావు.

వారి లక్షణాలలో మరొకటి ఇట్లు గలదు. అత్యంత అంధకార

కాలంలో, పండ్లు ఫలాలు చాలా వరకు తగ్గిన సమయంలో, వృక్షాలు ఎండిన ఇంధనం వలె మారినప్పుడు, ప్రజలను సోమరితనం ఆవహించి నప్పుడు, రంగులు మారి, కొమ్మలు లేని, మసకబారిన వృక్షం వలె ప్రజల విశ్వాసం మారినప్పుడు, అటువంటి కాలంలో తన పిల్లలకు పోషకాలు లేని, చెత్త ఆహారం, ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చని, దుర్మార్గం ప్రజలను తికమక పెడుతున్నప్పుడు, మానసిక కోరికల బర్రెలు సత్కర్మల పచ్చదనాన్ని నమిలినప్పుడు వారు పంపబడతారు. వారు (పుణ్యాత్ములు) దుష్టుల వలె దుర్గుణాలు కలిగి ఉండరు, వారు కోపాన్ని దిగమింగుతారు, మూర్ఖులలోని ఒకరు తమకు ఇబ్బంది కలిగించినను వారతనిని క్షమిస్తారు. వారెంత ధైర్యవంతులుగా ఉంటారంటే రణరంగంలో నిస్సహాయులుగా ఉన్నను హద్దులు దాటిన దౌర్జన్యం ముందట వారు తల వంచరు. వారు తమ దేవునితో భయపడతారు, నిష్టాపరతలో జాగ్రత్తగా ఉంటారు. వారికి ఏదేని షైతానీ ఆలోచన కలిగి నప్పుడు ఇస్తిఘ్ఫార్ చేస్తారు. (క్షమాపణ కోరుతారు) దుష్టుల వలె దాడి చేసే కోరికలను వారు ఓడిస్తారు. వారికి మనశ్శాంతి, సంతృప్తి కలుగు తుంది. శాపగ్రహీత అయిన షైతాన్ పారిపోతాడు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా ఊసరవెల్లి వలె నున్న అసత్యుణ్ణి, నగ్న దాంబికున్ని మంచిగా గుర్తు పట్టుతారు. నువ్వు వారిని ప్రతి సమస్యలో మంచి అభిప్రాయకర్తగా, పులి వలె సాహసవంతునిగా పొందుతావు. నువ్వు వారి హృదయాలను స్వాభిమానం గలవిగా పొందె దవు. అయినను వారు నిరాడంబరతను అవలంభిస్తారు. వారు దైవమార్గం లో ఎంతో వేగంగా వెళుతారు, వారిని కోపగించు కోవాల్సిన అవసరమే ఉండదు. వారి కన్నీళ్లు వరుసగా కారుతూనే ఉంటాయి, ఆగనే ఆగనట్లు చూచెదవు. విశ్రాంతి వైపు ఆకర్షితులు కారు, వారు గర్వపడరు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా తెలియకుండానే దైవ

నిర్ణయం వారి వైపు వస్తుంది. ఏదేని ఆపద వారిపై పడుట దైవ నిర్ణయం అయినప్పుడు ఈ దైవ నిర్ణయం అవతరించక ముందే అల్లాహ్ తఆలా వారికి హెచ్చరిస్తాడు. మరణం వారి వైపు ఆలస్యంగా వస్తుంది. అనగా అకస్మాత్తుగా వచ్చే దుర్ఘటనల వలె రాదు. ఒక రకంగా వారికి మరణం ఇచ్చుటకు అల్లాహ్ తఆలా సంకోచిస్తాడు. సంతృప్తి పొందిన ఆత్మలను తిరిగి వశపరచుకొనుటకు తటపటాయిస్తాడు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా వారికి సహాయం లభిస్తుంది, వారు నిస్సహాయులుగా వదిలి పెట్టబడరు. ఎలాంటి కోరిక వారికి మరియు వారి దేవుని మధ్య అంతరాయం కలిగించదు. వారు అచేతన స్థితిలో వదిలి పెట్టబడరు. వారు ముక్కలు ముక్కలు చేయబడినను వారు దేవుని నుండి దూరం కారు. మూర్ఖుల వలె వారు అహంకారాన్ని ప్రదర్శించరు. వాస్తవానికి వారికి జ్ఞానం ప్రసాదించబడుతుంది, వారికి ప్రకాశం ప్రసాదించబడుతుంది. వారికి అల్లాహ్ తఆలా మెరుపును చూపుతాడు, అయినను వారు ప్రదర్శించుటకు ఇష్టపడరు. వారు సత్కార్యాలను ఎంతో చక్కగా, అందంగా చేస్తారు. వారు గాయపడినను నువ్వు వారిని సశ్యశామలంగా చూచెదవు. బుద్ధిహీనులు వారిని నాస్తికులుగా భావించినను వారు దైవ మిత్రులని రాంత్రిబవళ్లు సాక్ష్యమిస్తాయి. వారికి ఏదేని కష్టం ఎదురైనప్పుడు వారు దేవుని వైపు పరుగెడుతారు. అల్లాహ్ తఆలా వారిని ఖ్యాతిరహితులుగా వదిలిపెట్టడు. ప్రజలలో వారికి ఖ్యాతి, గొప్పతనం అందించబడుతుంది. నువ్వు వారిని దుమ్ములగొండి (హైనా) వలె చూడవు. వారు అందమైన యువ వీరుని వలె నీకు కనిపిస్తారు. వారు భూమ్మీద వినయంగా నడుస్తారు, వారు వృద్ధుల వలె తడబడుతు నడవరు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా అవివేకుల ఒక పక్షం వారి గురించి అపోహలలో పడి ఉంటారు. అల్లాహ్ తఆలా దృష్టిలో వారు ఆయా ఆరోపణల నుండి పవిత్రులుగా ఉంటారు. ఆపదల వలన వారు

బాధ పడరు, దుఃఖించరు. వారికి మరియు సందేశహరుల మధ్య సమీప బంధముంటుంది. సందేశహరులు సేవించే ఆధ్యాత్మిక మద్యాన్ని వారు కూడ సేవిస్తారు. వారికి ఏదేని ఆపద ఎదురైనప్పుడు వారు నిలబడతారు, అల్లాహ్ తఆలాను ఆశ్రయిస్తారు. వారి వద్ద నున్నదంత దేవుని కొరకు వారు అర్పిస్తారు, లోభితనాన్ని ప్రదర్శించరు. వారు ప్రాపంచిక బావి నుండి దూరముంటారు, దాని అంచున కూడ వారు నిలబడరు, దాని సమీపానికి కూడ వారు చేరరు. నిస్సందేహంగా వారు దైవ పులులుగా ఉంటారు. వారు పరోక్ష స్థలంలో రహస్యంగా పెట్టబడతారు. వారిని పోలిన పులి లేదా గద్ద ఉండనే ఉండదు. వారు శత్రువులపై దాడి చేసి వారిని సమాధి చేస్తారు. వారు పవిత్ర వృక్ష శాఖలు. వారిని నరికి వేయుటకు క్రిందికి వంచిన వారిని అల్లాహ్ తఆలా నరికివేస్తాడు. వారిని చుట్టు ముట్టిన వారే ఊపిరాడక తీవ్రంగా బాధపడతారు. వరద నీటి ఒడ్డున మొలకెత్తిన మొక్క వలె నున్న బుద్ధిహీనుడు మాత్రమే వారికి ఇబ్బంది కలిగిస్తాడు. ఆ మొక్క వరదనీటితో కొట్టుకుపోతుంది, అతడు అందరికంటే ఎక్కువ అనుమానాలను కలిగించువాడు. పుణ్యాత్ములు ఎటువంటి జాతి అనగా వారి కొరకు అల్లాహ్ తఆలా స్వయాన యుద్ధం చేస్తాడు. వారి శత్రువులు ఎంత వేగంగా పరుగెత్తి తమ పాదాలను గాయపర్చుకున్నను సఫలం కారు. ఎందుకనగా నేరస్తులు తప్పించుకోలేని ఉనికితో వారు పోటీ పడుతున్నారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా సత్యాన్వేష జాతి హృదయాల లో వారు తమ విద్యలను వేస్తుంటారు. పక్షి తన పిల్లలకు మెత్తటి ముక్కలు తినిపించినట్లు వారిని పోషిస్తారు, వారిని కరుణిస్తారు. వారి కొరకు లాభదాయకమైనవి, సముచితమైనవి కాని విషయాల నుండి వారిని రక్షిస్తారు. వారి ఆవేదనను ఎంతో శ్రద్ధతో వింటారు, వారిని నిర్లక్ష్యం చేయరు. వారు ప్రపంచంలో పర్యవేక్షకులుగా ఉంటారు. తోడేళ్ళను

చూసినప్పుడు తమ మేకలను దగ్గరికి పిలుచుకుంటారు. వారు తమ స్వంత ఉనికిని నమ్మకుండా దైవాన్ని స్మరిస్తు, స్తుతిస్తుంటారు. వారు సోమరుల వలె జీవితం గడపరు, వారిపై వరుసగా ఆపదలు సంభవించి నప్పుడు వినయులుగా మారుతారు. వారి దేవుని తరపు నుండి వారి ఆత్మలు ఎంతగా పవిత్రం చేయబడుతాయనగా వారి మానసిక భావాలు ఒక్కొక్కటిగా కుంగిపోతాయి. తుదకు ఆత్మ మాత్రమే మిగులుతుంది. వారు విశిష్ట వ్యక్తులుగా మారుతారు. అప్పుడు వారు ప్రజల వైపు పంపబడతారు. తద్వారా వారు ప్రజలను సత్కార్యం, సఫలం వైపు ఆహ్వానిస్తారు. ఇది పుణ్యాత్ముల స్థాయి. వారు అవలంభించిన మార్గాన్ని అనుసరించిన వారు ఫలితంగా పశ్చాత్తాపానికి గురి కారు, వారు విచార పడవలసిన అవసరం ఏర్పడదు. వారు దాటిన లోయను లావుగా, బరువుగా ఉన్న ప్రజలు దాటలేరు. దైవజ్ఞానం లభించిన, నిష్టాపరులైన పక్షాన్ని తమ ద్వారా సిద్ధం చేయనంత వరకు వారు మరణించరు. నాశనమగుతున్న ప్రతి అవివేకిని వారు తమ చెలిమ వైపు ఆహ్వానిస్తారు, అలసటకు గురి కారు. వారి పిలుపును విన్న ప్రతి ఒక్కడు వారి దగ్గరికి వస్తాడు. కాని చెవిటివారు, వ్యాధి వలన మూగవారిగా మారిన వారు, హృదయాల పై తెరలు పడిన వారు దృష్టి సారించరు. ఎంతటి ఆత్మీయంగా పిలువబడినను అవిశ్వాసులు సందేశహరుల మాట విననే వినరు. చిన్న ధ్వనితో గాని పెద్ద శబ్దంతో గాని వారు నిద్ర లేవరు, తుదకు వారికి తెలియకుండానే శిక్ష వారిని ఆవహిస్తుంది. అల్లాహ్ తఆలా వారి దుమ్మును దూరం చేయునని తద్వారా వారు వినగలరని సందేశహరులు ప్రయత్నిస్తారు. కాని విడాకులు పొందిన మహిళ వలె వారు కూర్చుంటారు. వారు తమ దేవుని పట్ల అవిధేయత వహిస్తారు. వారు తెలియనట్లే నిర్లక్ష్యం వహిస్తారు. నిరర్థకమైన మాటలు మట్లాడే వ్యక్తి వలె వారి తెలివి తేటలు పనికి రాకుండా పోతాయి. వారు చెడు

ప్రవర్తనలు, చెడు మాటలకు అలవాటు పడతారు. వారు సందేశ హరులను దూషిస్తారు, వారి లోపాలు వెతుకుతారు, వారు భుజిస్తారు కాని కడుపు నిండదు. విశ్వాసులు నిశ్చయంగా దైవ మార్గంలో శ్రమిస్తారు. వేగంగా అడుగులు పడినను వాటిని నిందిస్తారు, మేము వెనుక పడ్డామని భావిస్తారు, వారు ఆమోదం పొందుటకు అల్లాహ్ కొరకు బాధలను భరిస్తారు. అల్లాహ్ తఆలా కరుణ కూడ వారిని ఆదుకుంటుంది, కఠిన జీవితానికి వారు గురి కారు, వారు సఫలమై తిరిగి వస్తారు. దుష్టుడు గోధుమ పంటలో మొలకెత్తే కలుపు మొక్కగా వారిని భావిస్తాడు. కాని ప్రాణులు వారి వల్లనే సురక్షితంగా ఉంటారు. వారు దైవ ప్రీతిని అన్వేషిస్తారు, ప్రసవ వేదన పడుతున్న స్త్రీ వలె (దైవ సన్నిధిలో) వారు రోధిస్తుంటారు. అప్పుడు వారు ఆమోదితులలో ప్రవేశిస్తారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా అల్లాహ్ తఆలా వారి బాధ, వేదనను తొలగిస్తాడు, ఆందోళనను హృదయాల నుండి మాయం చేస్తాడు. అనుక్షణం వారి ముఖాలు ప్రకాశిస్తాయి, వారు భయపడరు, ఇతరులలో లేని సద్గుణాలు వారికి లభిస్తాయి. భేటి అగుతున్నప్పుడు వారు గుర్తించ బడతారు. సందర్శకుల చర్చి (ప్రార్థనాలయం) సేవకుడున్నను, అరణ్య గాడిద వలె పశువుగా ఉన్నను వారితో వారు వినయంగా వ్యవహరిస్తారు,

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా అల్లాహ్ తఆలా తప్ప వారికి మనశ్శాంతి లభించదు. వారు మెత్త (దిండు) నుండి దూరముంటారు. అల్లాహ్ మార్గంలో దుర్వాసన గల నీటిని తమ దృష్టిలో వారు ప్రాణదాత నీటిగా భావిస్తారు. వారు దైవ ప్రీతిని ఆశిస్తారు. ప్రపంచం వారి దృష్టిలో పనికిరాని పేడ వలె ఉంటుంది. ఇహలోక ప్రియుడు వ్యర్థకుడు లేదా ఇబ్రాహీమ్ తండ్రి వలె దుమ్ములగొండి (హైనా). ప్రపంచాన్ని వీడినందున వారికి ఫలముల గుత్తులు లభిస్తాయి. వారి దృష్టిలో ఆర్థిక పాత్రను అల్లాహ్ తఆలా పొయ్యి నుండి క్రిందికి దించేందుకు ఉపయోగించే వస్త్రం

వలె ప్రపంచం ఉంటుంది. వారికెలాంటి నష్టం వాటిల్లదు. వారి దేవుని తరపున వారికి ఇదొక అనుగ్రహం. కాని వారు ఇహలోకాన్ని వీడుతారు, దాని పట్ల ఆకర్షితులు కారు. నిశ్చయంగా వారు అల్లాహ్ వైపు వేగంగా వెళ్తారు. అతని స్మరణతో వారి కన్నీరు ప్రవహిస్తుంది. వారెలాంటి ప్రజలన గా ప్రపంచం చీమ తన నోట్లో పెట్టుకోగలిగిన దానికి సమానమని వారు భావిస్తారు. అందుకే ఈ (ప్రపంచ వస్తువు) కొరకు మనసును సిద్ధం చేయుట దుర్మార్గమే అగును. వీరు వధించుటకు ఉపయోగపడే కత్తులు. వారీ ప్రపంచ కోరికలో మునిగి పోయారు. ఈ ప్రపంచ నీరు చాలా తక్కువ, దానిని భుజించుట మరణానికి కారణమగును. ఈ ప్రపంచ లక్షణం భర్త పిలిచినప్పుడు ఋతుస్రావ సాకు చూపి దూరముండే స్త్రీని పోలి ఉంటుంది. దాని ముఖం అందం మిగలని, పొడిబారిన చర్మం వలె ఉంటుంది. దాని ఆరంభం ఇబ్బందిగా, దాని అంతం సుఖంగా ఉంటుంది. అతని లాంటి నిందుతునెవ్వరిని నువ్వు పొందలేవు. ఇది వాస్తవానికి తొగరు చెట్టు (దీని శాస్త్రీయత నామం Euphorbia tirucalli) కావున దీనిని ద్రాక్ష గుచ్ఛగా భావించకుము. అందుకే దయామయుని దాసులు ముక్కలు ముక్కలుగా చేసే ఖడ్గాన్ని దానిపై పెట్టారు. వారు తమ చేతులతో ప్రపంచాన్ని పట్టుకోలేదు, దానిని కూడబెట్టు కొనుటకు ఆశించరు. వారు దానికి మూడు విడాకులిచ్చారు. గర్భస్రావ రోగస్తురాలైన స్త్రీని వారు పోలి ఉండరు. మాటలు చేతలలో వారు పరిపూర్ణులు. రక్తంలో చలనాన్ని వారు లెక్కించరు. ఎందుకనగా వారు మరణాన్ని స్వీకరించుటకు సిద్ధంగా ఉంటారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా మంచి ఆహారం లభించిన బాలుని వలె వారి పోషణ జరుగుతుంది. ఎంతో వేగంగా ఈత కొట్టె అన్‌కద్ (మార్పు–Climbing Perch) చేప వలె వారి స్వభావం ఉంటుంది. వరుసగా కురిసే వర్షం వలె వారి శుభాలు ఉంటాయి. పెకిలించబడిన వృక్షం వలె సత్యం మారి నప్పుడు వారు ప్రత్యక్షమైతారు. ప్రపంచంలో

వారు లేనిచో వర్షాలు పడనట్లు భావించవలెను. పీడనములు, దుర్ఘటనలు అధికమైనప్పుడు వారి అవతరణ సువాసన గాలులు, వారి కాంతి అవతరణ సమీపిస్తున్నట్లు భావించండి. వారు అల్లాహ్ మార్గంలో వేగవంతమైన అశ్వముల వలె పరుగెత్తుతారు. కడుపు చీల్చబడినట్లు వారు ప్రజల రహస్యాలను తెలుసు కుంటారు. వారి ఆగమనం కాంతి, వారు పోవడం అంధకారమే. వారు సమాజానికి, ధర్మానికి చమత్కారం, భూమిపై అల్లాహ్ నిదర్శనం. విద్యుత్ కాంతులు, సముద్రం ఎగిరిపడు తున్నట్లు వారి సందేశం వ్యాపిస్తుంది. జింక తన స్థావరం నుండి బయటికి వెళ్లినట్లు పుణ్య ప్రజలు వారి వైపు వస్తుంటారు. సమాజంలోని దుర్బుద్ధులు తప్ప సత్య స్వభావికులు వారిని స్వీకరిస్తారు. వారిని తిరస్కరించిన వారు ప్రాణం కొట్టుకుంటున్నప్పుడు (తమ అవిశ్వాసం వలన) తప్పక తెలుసు కుంటారు. వారు నేడు మండుతున్న అగ్ని కీలల వలె ఉన్నారు. వారు ప్రాపంచికానికి ప్రాధాన్యతనిస్తారు. వారు దానిని తమ మనసు యొక్క దైవంగా మార్చుకుంటారు. కోడి పెట్టతో కోడి పుంజు సరసాలాడుటకు తన రెక్కలను విప్పి పరుగెత్తుతున్నట్లు దాని వైపు ఆకర్షితులైతారు. తెగిన త్రాడు వలె వారు అగౌరవంలో లీనమైతారు. పచ్చదనంతో ఉన్న కొమ్మ వలె వారుండరు. స్త్రీల చీర అంచు తాకినట్లు వారుంటారు. వారిలో ఎలాంటి మేలు ఉండదు. వారు పిసినారుల వలె ఉంటారు. అల్లాహ్ తఆలా ప్రవక్తలను విశ్వసించిన ప్రజలు సశ్యశామలమైన ఇసుక పర్వతాల లో నున్న పవిత్ర వృక్షంను పోల్చి ఉంటారు. పవిత్ర సమాజం కొరకు వారు అవయవాలుగా చేయబడతారు. వారు అల్లాహ్ మార్గంలో యువకుల వలె పరుగెత్తుతారు. అందుకే వారి ఆధ్యాత్మిక కండ్లు తెరవబడతాయి. వారి మానవ దుప్పటి తొలగించబడుతుంది. దైవకాంతితో వారి విశ్వాస పుష్పం ఫలించి ఫలములను అందిస్తుంది. వారు సింహం పిల్లల వలె ఉన్నను దుష్ప్రవర్తనలను చూపరు. ప్రపంచాన్ని వీడినను వారు భారంగా

మారరు. అందుకే వారు అల్లాహ్ తఆలా వైపు వేగంగా ఎగురుతారు. భారమైన అడుగులతో పరుగెత్తువారి వలె ఉండరు. ఈ ప్రాపంచికం ఇసుమంత కూడా మిగల కుండా వారు అంతరమును ఊడ్చి వేస్తారు. వారు ప్రతి కర్మను పరలోకం కొరకే ఆచరిస్తారు. దాని కొరకే వారు శ్రమిస్తారు. లోపాలు లేని జ్ఞాన వజ్రాలు వారికి లభిస్తాయి. అతి సున్నితమైన విజ్ఞానాలు వారు వెలికి తీస్తారు. గర్వితులైన బుద్ధిహీనులు వారిని నాస్తికులు గా భావిస్తారు. నువ్వు వారి ముఖాలను మెత్తటి, నాజూకైన శాఖ వలె చూచెదవు. వారు తమ దేవుణ్ణి గుర్తించినందున వారి ముఖాలు నల్లగా మారవు, వారు నిరాశకు గురి కారు. ఆకాశంలో వారికి గౌరవం లభిస్తుంది. అందుకే వారిని అవమానించిన వారు లేదా వారి రక్తాన్ని చిందించిన వారితో అల్లాహ్ యుద్ధం చేస్తాడు. ఫలితంగా వారు బంధించ బడతారు, వారు అణచివేయబడతారు. వారు చెవిటివారు, మూగవారు, అంధులు. తీవ్రమైన శత్రుత్వం వలన వారు గుండెపోటు వ్యాధికి గురవుతారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా వారి తొట్టె నీళ్లు ఎన్నటికి మురికి నీటిగా మారవు. అనుక్షణం ప్రవహించు నీరు వారికి అందించ బడుతుంది. బురదమయం అయిన నీరు ఏమిటో వారికి తెలియనే తెలియదు. ఎందుకనగా వారికి సకల లోకాల సంరక్షకుని తరపున తియ్యటి జీవనధారమైన నీరు వరుసగా ప్రసాదించ బడుతుంది. వారి దేవుడు వారికి పోషకునిగా ఉంటాడు. కావున అడవులు, వాటిలో ఉన్నటువంటి తోడేళ్ల నుండి రక్షించబడతారు. కాంతి, వివేకంతో వారి ఆత్మల కుండ పూరించ బడుతుంది. నిర్లక్ష్యంలో నున్న వారికి తెలియని అనేక విషయాలు వారికి తెలుపబడతాయి.

వధించబడు ఆవు దూడల వలె ఈ ప్రజలు (పుణ్యాత్ములు) తమ ప్రాణాలను వధించబడుటకు అల్లాహ్‌కు అప్పగిస్తారు. వారు తమ సంకల్పాన్ని పూర్తి చేస్తారు లేదా నిరీక్షిస్తారు. అందుకే వారు తమ ధనాన్ని

మొత్తం అల్లాహ్ కొరకే వినియోగిస్తారు. లోభికుడైన వ్యక్తి వలె వారుండరు. పచ్చదనంతో కూడిన శాఖ వలె వారు ఫలాలనందిస్తారు. కావున పేదలు వారి ఆశ్రయంలో సేద తీరుతారు. శ్రమించకుండానే, మొండితనంతో అడగనిదే పుణ్యాత్ముల పోషకుడైన దేవుని తరపున వారికి ఆహారం లభిస్తుంది.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా అల్లాహ్ తఆలా వారి ఆత్మల లో సంపూర్ణ విజ్ఞానపు తీవ్ర దాహం కలిగిస్తాడు. వారి యదలను చీల్చి వాటి నుండి మానవ పీడనాలు, మలినాలు పూర్తిగా శుభ్రం చేయబడ తాయి. అనంతరం వారు అల్లాహ్ ప్రేమతో పూరించబడతారు. దీని కొరకు వారు తమ ఆత్మను ఆవు వలె వధిస్తారు. నిష్టాపరత ధనాన్ని కూడబెట్టి అవసరం మేరకు అనుక్షణం ఖర్చు చేస్తుంటారు. వారు ప్రతి అవివేకి నుండి దూరముంటారు. దుష్కార్యాలను సత్కార్యాల ద్వారా దూరం చేసుకుంటారు. అల్లాహ్ కొరకు వినయం వహిస్తారు. చెదిరిన కేశాలు, దుమ్ముపట్టిన వ్యక్తి వలె వారు తమ జీవితాన్ని గడుపుతారు. రొట్టె నిప్పులపై కాల్చబడినట్లే వారు తమ ప్రవర్తనలను వండుకుంటారు. సోదరులు, సంతానం అధికంగా ఉన్నను సోదరుడు, కుమారుడు లేని వ్యక్తి వలె వారు జీవితాన్ని గడుపుతారు. వేగంగా మొలకెత్తె పొలం మాదిరిగా వారు ఏకేశ్వరుడైన దేవుని ఆజ్ఞలను పాటిస్తారు. వారు క్రూరుల తీవ్ర నిందలను లెక్కించరు, బెదిరింపులతో ఏర్పడిన మార్గాలను వారు ఏమాత్రం ఖాతరు చేయరు. బలమైన స్త్రీ వలె వారు తమ హృదయాల గృహాన్ని అలంకరిస్తారు. వారు అల్లాహ్ కొరకు ఆనందంగా నిలబడతారు. అల్లాహ్ తఆలా ద్వారా తమకు లభించేదానిని వారు పూర్తి శక్తితో పట్టుకుంటారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా నువ్వు కొంత సమయం వారి వద్ద ఉన్నచో వారి ద్వారా నువ్వు మహిమలను దర్శింతువు. ప్రజలకు మేలు చేస్తున్నప్పుడు చాలా ఎక్కువ పాలు ఇచ్చే ఆడ ఒంటెగా నువ్వు

వారిని పొందెదవు. వారి ప్రవచనాలు హృదయాలను పరిశుభ్రం చేస్తాయి. వారి మాటలు హృదయాలను ప్రభావితం చేస్తాయి. దయామయుడైన దేవుని ఆదేశంతో నిష్టాపరత దారాలతో వారు అలంకరించబడతారు. మానసిక కోరికలలో నుండి అదనపు భాగాన్ని కోసివేస్తారు. పాపాలలో నుండి ప్రోగైనది అంతమొందించబడుతుంది. అనేక మంది దురదృష్ట అంధులు చూడసాగుతారు, వారి ద్వారా నాగరికులుగా మారి, నిష్టాపరులు, అల్లాహ్ విజ్ఞానులుగా మారుతారు. తన భర్త సమక్షంలో కుక్క వలె మొరిగే స్త్రీని పోలి ఉన్న ప్రజలపై విచారం. కేవలం విడాకులతో సర్వం నాశనం కావచ్చునని వారికి తెలియదు. ఎందుకనగా ప్రజల మోక్షాన్ని అల్లాహ్ తఆలా వారి (పుణ్యాత్ముల) అభిమానంతో జోడించెను. వారితో తెగతెంపులు చేసుకున్న వ్యక్తి నాశనమై పోయెను. ఎందుకనగా అతడు రక్షణగా ఉన్న వారిని విడిచి పెట్టెను. తన స్వభావంలో పూర్తి సోమరితనం ఉన్న వ్యక్తికి ఈ గతే పడుతుంది. అతడికి తొందరపాటు, గర్వమున్నది, దేవునితో భయపడని వారిలో, గ్రహించే వారిలో చేరని వ్యక్తిలో ఇదంతా ప్రాపంచిక మలినము వలన ఏర్పడుతుంది. దీనితో తమను తాము మలినం చేసుకున్న వ్యక్తి నాశనమగుగాక! వారు దైవ మిత్రులను చీదరిస్తు, వారిని అవమానిస్తు, వారికి బాధ కలిగించుటకు ప్రయత్నిస్తు, తాము సత్కార్యాలు చేస్తున్నామని భావిస్తుంటారు.

నాకు బాధ కలిగించుటకు సంకల్పించిన వ్యక్తి ఇప్పుడీ కాలంలో అందరికంటే పెద్ద క్రూరుడు. అతడు దుష్టుడు, షైతాన్ వలె వంకర బుద్ధితో తిలకించువాడు, అహంకారి. అతడు కొండ చిలువ వలె తన నోటి శబ్దం, చర్మ శబ్దంతో నన్ను భయపెట్టెను. అల్లాహ్ ప్రమాణంగా నన్ను దయామయుడు నిలబెట్టాడు. నన్ను కోసివేయుటకు సంకల్పించిన వ్యక్తి అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత అయిన దేవుని చేతులతో కోసివేయబడును. నేను అతని రక్షణలో ఉన్నాను. అతని

ప్రవక్తలు భయపడరు. మోసకారుల మోసాలు వారిపై తిరిగి పడవేయ బడతాయని వారు తెలుసుకుంటే బాగుండును.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా రణరంగంలో వారు పిరికి వారిలా ఉండరు. స్థిరంగా ఉంటూ, అధైర్యాన్ని ప్రదర్శించకుండా, తోడేళ్ళ తో భయపడేవారిని రక్షించు ఒక నిపుణుడిలా వారు ప్రజలకు నాయకత్వం వహిస్తారు. జాతి కొరకు ఉత్తమోత్తమ వస్తువు తీసుకొని వచ్చేవానిలా విజ్ఞానాలను తీసుకొని తిరిగి వస్తారు. వారు తమ స్వీయ ప్రయత్నంతోనే సరిపెట్టుకోరు. వయసు దిన దినాన తగ్గుతున్న, ముగిసిపోయే భయం కూడ వెంటాడుతుంది. అందుకే వారు అల్లాహ్ తఆలాతో వారసున్ని ఆశిస్తారు. వారసున్ని వారు నవయువకునిలా పొందుతారు. సకల లోకాల సంరక్షుని ప్రీతిని పొందుటకు తమ మనోభావాలను ముక్కలు ముక్కలు చేస్తారు. వారు తమ దేవుని కొరకే స్వచ్ఛమైపోతారు, కలుషితం కానివ్వరు. వారు దేవుని ఆస్థానాన్ని వీడరు, దైవ ప్రేమ వారి హృదయాలతో జోడించ బడుతుంది. వారు తమ ఆత్మల బంధాన్ని తమ ప్రియుడైన దేవునితో జోడిస్తారు. వారు ప్రజలపై ఆగ్రహం వ్యక్త పరచకుండా నాలుకను కాపాడు కుంటారు. కోపం తెప్పించు ఏదేని పదం వారి నోట వెలువడినను మృదువు గా దానిని సరిదిద్దుకుంటారు. వారు గొప్ప సాహిత్యకారునిలా మాట్లాడు తుంటారు, వారి మాటలలో సాహిత్యం దైవ కృపతో ఏర్పడుతుంది. వారు పేదలకు ఆర్థిక సహాయం చేస్తారు. ఆపదల మైదానాలలో వీరులు ముందడుగు వేసినట్లే ముందుకెళతారు. కోపం వచ్చినప్పుడు వారి ముఖాన్ని ఎర్రగా మారినట్లు నువ్వు చూడలేవు. ఆపద సమయంలో తల పైకి లేపిన చేపల వలె తమ దేవుని వైపు చూపులు పెట్టుకున్నట్లు నువ్వు వారిని తిలకించెదవు. వారి మెడలకు దైవాభిమాన తాడు ఉంటుంది, దారాలతో చేయబడిన ఉరితాడు కాదు. నీచుడే వారిపై దాడి చేస్తాడు. పౌరుషంలేని వ్యక్తి కంటే ఎక్కువ దురదృష్టుడు తప్ప మరెవడు వారికి

బాధ కలిగించడు. వారి సంకల్పం ఎంత గట్టిగా, దృఢంగా ఉంటుందనగా ఏదేని పనికి వారు సంకల్పించినప్పుడు గట్టి నమ్మకంతో ముందుకు వెలుతారు. సర్పంతో వివాదం తథ్యమైనప్పుడు దాన్ని ముక్కలు ముక్కలు చేస్తారు. దాహంతో వారి వద్దకు పదే పదే వచ్చిన వ్యక్తి పుష్కలంగా నీరు త్రాగించబడతాడు. అన్ని రకాల అనుమానాలతో దూరం చేయబడతాడు. పుష్కలంగా సేవించే కాలం వచ్చినది. కావున నిష్టాపరులైన అన్వేషులకు శుభవార్త. యుగం చెడిపోయినట్లు, రక రకాల కష్టాలతో నిండిపోయినట్లు, దాని గోడలు పడిపోవుటకు సమీపించినట్లు నువ్వు చూడడం లేదా. వ్యాధులు వ్యాపిస్తున్నవి, ప్రాణాలు వృథా అగుతున్నవి, ఎటు చూసినా శవాల గుట్టలే. ప్రపంచపు ఆరు వేల సంవత్సరాలు గడిచినవి, ఇప్పుడు నేను ఏడవ వెయ్యి ఆరంభంలో ఉన్నాను. ఓ నవయువకులారా! సందేశ హరులు ఇలాగే చెప్పి ఉండిరి. కావున ఎప్పటి వరకు మీరు నన్ను అబద్ధీకరింతురు, ఫలితమిచ్చే, శిక్షించే దేవునితో భయపడరా!

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా వారు పక్షుల మాంసం, ద్రాక్షల కొరకు కాక సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో భేటి అగు కోరిక వలన స్వర్గాన్ని అడుగుతారు. సకల లోకాల సంరక్షకుని ఆజ్ఞల వైపు చేతులు చాపి అందుకొనుట వారి లక్ష్యమైనట్లు వారిని పొందెదవు. గట్టిగా లేని దారాల తెరను తొలగించారు, తమ సత్యంతో అర్థరహిత బంధాలను తెంచారు. వారిపై మహిమల ఒక సైన్యాన్ని అల్లాహ్ తఆలా వారిపై పంపుట ఇలా సాధ్యమయ్యేను. తద్వారా వారు తమ ఉనికి పునాదిని వారు ధ్వంసం చేశారు. వారిలో మానసిక కదలిక మిగల లేదు. పాముల (నష్టం) నుండి వారు అల్లాహ్ శరణులో ప్రవేశించారు. వారు తోటలలో ప్రవేశించారు, వారి ముఖాలు విద్యుత్ మెరిసినట్లు మెరిసెను. వారు ప్రాపంచికుల ముఖాలను నల్లబడి నట్లు పొంది, వాటిని కాంతిమయం చేయుటకు ప్రయత్నించిరి. కోడి పెట్ట గుడ్లపై కూర్చున్నట్లే వారు ప్రజల

సంస్కరణకు కంకణం కట్టుకొనిరి. షైతాన్ గుడ్లు పెట్టగా, కోడి పిల్లలు పుట్టిన వాడు తప్ప ప్రతి అరుస్తున్న వ్యక్తి నటిస్తున్నను అతనికి వారు సహకరిస్తారు. వీరు దైవస్వరూపులు, వీరిని అబద్ధీకరించిన వ్యక్తి స్వయంగా పచ్చి అబద్ధీకుడు. అతడు నిష్టాపరత అందాన్ని వృధా చేసి హీనంగా మార్చుతాడు. ఈ పుణ్యాత్ములతో శత్రుత్వం నెరిపే ప్రజలు నిర్లజ్జ స్త్రీని పోల్చి ఉంటారు. దుర్భాషలాడే, దురలవాట్లు గల స్త్రీ దాడి వారికి నష్టం కలిగించలేదు. పోటీ సమయంలో ఈ శత్రువుల చేతులు పగిలిపోతాయి, యుద్ధ మైదానం నుండి వారు నక్కల వలె పారిపోతారు. సులభంగా గొంతు దిగుతున్న రసం వలె ఆయా నాయకుల ఉపదేశాన్ని నువ్వు పొందెదవు, అది హృదయాలలో నాటుకొని, పాపాల నుండి దూరం చేస్తుంది. వారికి అంటగట్టు బూటకపు నిందలను అల్లాహ్ తఆలా వారి నుండి దూరం చేస్తాడు. వారి స్నేహితులు, సోదరుల కొరకు పాల కొరకు ఇవ్వబడిన ఒంటె వలె వారిని అల్లాహ్ మారుస్తాడు. వారు వాటి ద్వారా ప్రజల చీకటి, గర్వితుల, అనుమానాలు కలిగించే, షైతాన్ సందేహాలను అనుసరించే వారి రోగాన్ని దూరం చేస్తారు. బుద్ధి హీనుడు మాత్రమే వారితో శత్రుత్వం నెరుపుతాడు. సత్యస్వభావికుడైన నిష్టాపరుడు మాత్రమే వారిని స్వీకరిస్తాడు. వారి గృహం దుష్టుల కొరకు నిషేధించబడెను. ఆ దుష్టులు ఉద్ధేశపూర్వకంగా చెడు వైపు పరుగెత్తుతారు, నేరాన్ని ఇష్టపడతారు, జీవనధారమైన నీటి నుండి దూరముంటారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా వారు ప్రాపంచికాన్ని చాలా తక్కువ తీసుకుంటారు, కాని ధర్మాన్ని అధికంగా తీసుకుంటారు. చీమ తన నోట్లో పెట్టుకోగలిగినంత దానిని మాత్రమే వారు ప్రాపంచిక వరాల నుండి తీసుకుంటారు. కాని నిష్టాపరత నుండి అధికంగా తీసుకుంటారు. విల్లుకారుడు తన బాణాన్ని సూటిగా పెట్టినట్లే వారు తమ మనసులను సత్పథముపై పెట్టుకుంటారు. వారు తమ మానసిక కోరికలన్నిటిని అణగ

దొక్కుతారు. ఒక చెట్టు మొదలు గట్టిగా ఉన్నట్లే దేవుని ప్రసన్నత స్థిరంగా ఉంటుది, వారు దానిపై నిలకడగా ఉంటారు. ప్రతి మార్గంలో దానికి ప్రాధాన్యతనిస్తారు. అవివేకుల అల్లరిని వారు లెక్క చేయరు. వారెవరో కూడ వారు పట్టించుకోరు, వారి కొరడాను వారు మెత్తటి శాఖగా భావిస్తారు, భయపడరు. వారు ఏ విద్యను పొందినా కష్టంతో కాక ప్రేమతో పొందుతారు. పరోక్షం నుండి వారు సేవించబడతారు, కావున వారు పుష్కలంగా త్రాగుతారు. వారు దైవేతర సంబంధాలను చురుకైన బర్ఛీతో కోసివేస్తారు. వారు అల్లాహ్ కొరకు ఇరుకైన మార్గాలను అవలంభిస్తారు. వారు తప్పించుకోలేని కష్టంలో పడేసే ధైర్యం ఇబ్లీస్‌కు లేదు. వారు తమ కాంతుల ద్వారా దానిని దూరం చేస్తారు. ఏ నిందు కుండను వారు పట్టుకున్నారో షైతాన్ దానిలో ఇసుమంత కూడ తగ్గించలేరు. వారు అగ్నితో గట్టిగా, చక్కగా చేసుకున్న విళ్లులతో ఆ షైతాన్ భయపడుతుంది. నువ్వు వారిలో ఎలాంటి పొడి తనాన్ని పొంద లేవు. వాస్తవానికి నువ్వు వారి వాక్యాలలో తాజాదనాన్ని, జ్ఞానాన్ని పొందెదవు. వారు మానసిక కోరికలతో ఎంతో గొప్పగా యుద్ధం చేశారు. వీరే వివేకవంతులు, వీరే సన్మార్గం పొందిన వారు. సన్మార్గ పాత్రలో నున్న దానిని వారు ఆత్రుతతో సేవిస్తారు. ఎందుకనగా వారు ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానంలో ఒక యాచకుని వలె పడి ఉంటారు. ఎందుకనగా వారు సన్మార్గంలో అత్యాశతో ఉంటారు, విసుగు చెందరు. వారు అత్యుత్తమ, రుచికరమైన దానికి ప్రాధాన్యతనిస్తారు. అల్లాహ్ తఆలా వారిలోని దైవేతర కోరికలను తీసివేసి, కోసివేస్తాడు. అల్లాహ్ తఆలా దైవేతరులను దూరం పడవేసి, అల్లాహ్ వైపు అందమైన రీతిలో వచ్చుటకు వారిని అనుగ్రహిస్తాడు. తద్వారా ప్రతి దుర్మార్గాన్ని అనుసరించే వ్యక్తి వారు సత్యవంతులని తెలుసుకొనును.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా స్త్రీ ఋతుస్రావం నుండి పవిత్రమైనట్లే మానవ పీడనముల నుండి వారు పవిత్రీకరించబడతారు.

అల్లాహ్ తఆలా కరుణతో వారిని అనుగ్రహిస్తాడు. కావున వారు అతని వైపు ఆత్రుతతో చేరుకుంటారు. వారు మనసు గృహాన్ని తమ కొరకు అల్లాహ్ చేతులతో నిర్మానుష్యంగా మారుస్తారు. వారు అల్లాహ్‌ను తమ ఆత్మ కండ్లతో చూస్తారు, వారు ప్రతి సందేహంతో పవిత్రీకరించబడతారు. విద్యలో పరిపూర్ణులుగా చేయబడతారు. అల్లాహ్ దృష్టిలో వారి స్థాయి దేవదూతల కంటే గొప్పగా ఉంటుంది. ఎందుకనగా వారు తమ మనసుల ను వ్యతిరేకించారు, భారాన్ని తీసుకొని ఒత్తిడిని తట్టుకొని స్థిరంగా నిలబడ్డారు. వారి ప్రేమ అగ్ని ఎగిరి పడింది. వారి మనసుల అహం అదృశ్యమైనది. వారి ఖడ్గాలు చాలా పదునుగా ఉన్నాయి. కావున వారు ప్రతి తెరను చించి వేసి, ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానంలో లీనమైనారు. వారు ప్రార్ధన చేయని సమయమంటూ ఉండదు. అల్లాహ్ తఆలా వారి హృదయం నుండి దైవేతరున్ని తొలగిస్తాడు. వారిని తన ప్రేమలో లీనం చేస్తాడు. వారి ప్రతి అణువు పోషకుని కొరకు మోకరిల్లుతుంది. అల్లాహ్ ప్రేమయే వారి ఆహారంగా మారుతుంది. వారు పౌరుషం గలవారై నందున తాము తప్ప మరొకరు భుజించకూడదని వారికి తినిపించబడిన ఆహారాన్ని ఎంతో వేగంగా భుజిస్తారు. వారు తమ ప్రియుని కొరకు ఎంతగా రోధిస్తారనగా వారి కనురెప్పలు పడిపోతాయి. అతని బాధ వారి హృదయాన్ని దహనం చేస్తుంది. అతని స్మరణతో కుండ వలె నిండి పోతారు. వారు అనుక్షణం అతని కొరకు కలత చెందుతుంటారు. దైవ ప్రేమ వలన వారి హృదయాలు మండుతున్న రాళ్ల వలె మండుతాయి. ఇందుకే వారి దాహం పెరిగి పోతుంది. అల్లాహ్ తఆలా దృష్టిలో వారికి గల స్థాయిని ప్రజలు గుర్తించ లేరు. అందుకే వారు వారిని ధిక్కారంగా చూస్తారు, వారిపై నీచమైన నిందలు మోపుతారు.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా అల్లరి మూకలతో వారు భయపడరు, పరీక్ష సముద్రాలతోను వారు పడవల వలె చీల్చుతు ముందు

కెళుతారు. వారు సత్యాన్ని అసత్యంతో కలుపరు, అనుమానిత వస్తువును వారు ద్వేషిస్తారు. మరకలేని నిష్టాపరతను వారు అవలంభిస్తారు. ఇందు కొరకే వారు ప్రత్యేకించబడతారు. అందులో మరో రంగును చేర్చుటను వారు ఇష్ట పడరు. వారి భూమి ఎలా ఉంటుందనగా దానిపై వరుసగా కుండపోత వర్షం కురుస్తుంటుంది. తద్వారా వారు పచ్చదనంతో ప్రకాశిస్తు ఉంటారు. తోడేలును హత్య చేసే బర్ఛీ వారి వద్ద ఉన్నది. వారి గొప్ప స్వభావం పర్వతాల వలె ఉంటుంది. వారి స్వభావ పాత్ర దైవ ప్రేమతో ఉద్రేకిస్తుంది, ఇలా వారు ఫలిస్తారు. ప్రాపంచిక ప్రేమతో నిండి ఉన్న, భారమైన శరీరాకృతి గల ప్రజలు కూడ వారి వద్దకు వచ్చి కూర్చున్నప్పుడు వారు ఈ నిష్టాపరత జాతి శుభంతో సూది రంధ్రం గుండా దాటి పోతారు. దుష్టుల అరాధకులలో నుండైనా ఒకరు వారి వద్దకు హాజరైనచో దుష్టత్వం నుండి దూరముంటారు. గర్వితుడైన షైతాన్ విశ్వాసిగా మారి వారితో విశ్వసనీయంగా వ్యవహరించినచో వారు అల్లాహ్ ఆదేశాన్ని పాటించ సాగుతారు, నిష్టాపరులైన ప్రజలలో వారు ప్రవేశిస్తారు. వింటున్న ఓ వ్యక్తి! నువ్వు ఆశ్చర్యానికి గురి కాకు. వారి కీర్తి ఇంత కంటే గొప్పది. దానిని నేనెలా ప్రస్తావించగలను, మీరు దానిని అర్థం చేసుకోలేరు. వారు ఎంతగా దైవ సన్నిధిలో రోధిస్తారనగా మీరు త్రాగుతున్న నీటి కంటే ఎక్కువ వారి కన్నీరు ప్రవహిస్తుంది.

వారి లక్షణాలలో మరొకటి ఏమనగా దుష్కర్మల కుప్పల నుండి వారు సత్కర్మలను విడదీస్తారు. దానిలోని మిగిలిన తౌడును దుర్మార్గుల కొరకు విడిచి పెడతారు. వారు స్వచ్ఛమైన దానిని తీసుకుంటారు. అత్యాశకు పాల్పడరు. సత్యాన్వేషణలో లీనమై ఉంటారు. ఒక వస్తువు క్రింద ఉన్నది ప్రత్యక్షం కానంత వరకు, వారు వెతుకుతున్నది వారి కండ్ల సమక్షంలో ప్రవహించనంత వరకు దానిని వారు కదిలిస్తూనే ఉంటారు. పూర్తిగా పరిశోధించనంత వరకు మూర్ఖులు నిరాకరించిన దానిని వారు నిరాక

రించరు. సంకుచిత మనస్తత్వం గల వ్యక్తుల వలె వారు జీవితాన్ని గడపరు. పరలోక ఉత్తమోత్తమ వస్తువులను వారు సమకూర్చుతారు, నిర్లక్ష్యం చేయరు. వారి హృదయ వేదన ధ్వనిని ఉడుకుతున్న పాత్ర వలె వినగలవు. అదే కర్రతో వారు ఇబ్లీస్‌ను దండిస్తారు. ప్రతి వస్తువుపై తాము ప్రాధాన్యత నిచ్చే ప్రియుని (అనగా దేవుని) కొరకు వారు ప్రతి పీడనము నుండి దూరముంటారు. ఆదమ్‌ను మోసం చేసిన పాము దంతాలను వారు విరగ్గొట్టారు. వారు గాయపరిచే కొరడాతో ఆ పామును చంపినారు. అది వారిపై దాడి చేసే అవకాశం లేకుండా పోయెను. రాళ్లతో కొట్టే జాతి నుండి అది పారి పోయెను. వారు దానిపై పులి మాదిరిగా దాడి చేశారు. దాని వేర్లను పెకిలించి వేయుటకు, ప్రజలకు దాని నష్టం నుండి మోక్షం కలిపించుటకు, దాని నుండి రక్షించుటకు వారు తమ మనసులపై తథ్యం చేసుకొనిరి. తోడేలు పిల్లలతో కేశాలు తొలగించబడినట్లే వారు స్పష్టంగా కనిపించుటకు దాని కేశాలను తొలగిస్తారు. బల్లెములతో దానిని గాయపరుస్తారు. వారి తలలు తన దేవుని కొరకు క్రిందికి వంగుతాయి, అతని కొరకే వారు విధేయులుగా మారుతారు. వీరి వలన ప్రజల కండ్లు ఆశ్చర్యంగా ఉన్నాయి. వారు తమ కర్మలతో దేవదూతలనే ఆశ్చర్యానికి గురి చేశారు. వారు తమ మాంసాన్ని ఏకేశ్వరుడైన అల్లాహ్ పాత్రలో పెట్టారు. ఆ పాత్రలో ఉన్నదానిని అల్లాహ్ సేవించెను. వారు ప్రేమపూర్వక వేళ్లతో సేవించబడిరి. వారు ఏ ప్రియున్ని అవలంభించారో వారు అతని కొరకే అంతమైపోయారు.

***సమాప్తం***

రచయిత

***మిర్జా గులాం అహ్మద్***

# Seeratul Abdal

in Telugu

By

Hazrat Mirza Ghulam Ahmad Qadiani[as]

The Promised Messiah & Mahdi